పోటీ పరీక్షలు.. స్ఫూర్తి పాఠాలు

ఇది పరీక్షా కాలం. అందుకు ప్రణాళిక ఉండాల్సిందే. ప్రతి విద్యార్థి ఎదుట అవరోధాలుండటం సర్వసాధారణం. అయితే వాటిని అధిగమించడమే అసలు పరీక్ష. సమస్యలను దాటినవారే సంతృప్తికర ఫలితాలను పొందొచ్చు. పది వార్షిక పరీక్షల దగ్గర నుంచి ఇంటర్, డిగ్రీ, వివిధ ప్రవేశ పరీక్షలు సమీపిస్తున్నాయి. విద్యార్థులూ.. భయాన్ని, ఒత్తిడిని దరి చేరనీయొద్దు. పక్కా ప్రణాళికతో చదువుతూ ముందుకు సాగాలి. అప్పుడే విజయం దగ్గరవుతుంది. వార్షిక పరీక్షల నేపథ్యంలో స్ఫూర్తిని రగిలించే కొన్ని అంశాలు మీ కోసం..

- ఎవరికీ తలవంచకు.. ఎవరినీ యాచించకు.. గుండె బలమే నీ ఆయుధం, నిండు మనసే నీ ధనం అంటూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగమంటాడు జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి. నిజమే ఎవరి ముందో ఎందుకు తలవంచాలి? ఎందుకు యాచించాలి? ఆరోగ్యంతో జన్మించినా, అనారోగ్యంతో జన్మించినా ఆత్మవిశ్వాసమనేది అందరిలో ఉంటుంది.
- చెప్పుల్లేవని ఏడ్చేవాడికి కాళ్లు లేనివాడు కనిపించి జ్ఞానోదయం కలిగించాడట. అలా ప్రతి మనిషి తన జీవిత కాలంలో ఆయా వ్యక్తుల ద్వారా, పరిసరాల నుంచి ప్రేరణ పొంది తన లక్ష్య సాధనకు ముందుకు కదలాలి. లేనిపక్షంలో అవరోధాలను కొని తెచ్చుకున్నవాళ్లవుతారు.
- కాబట్టి ఆటంకాలు వచ్చేది మనల్ని మన సహనాన్ని పరీక్షించడానికే తప్ప లక్ష్యాన్ని దూరం చేయడానికి కాదు. వాటిని లెక్క చేయకుండా లక్ష్య సాధనకు శక్తి మేర ప్రయత్నం చేయాలి. అప్పుడే విజయ తీరాలకు చేరుకోగలం. ఏ ఆటంకం వచ్చినా అది సామర్థ్యానికి పరీక్ష పెడుతుందే తప్ప ఆ ఆటంకం శాశ్వతంగా నీతో పాటే ఉండిపోదు.
- సంద్రానికి ఆటుపోట్లు ఎలాంటివో మనిషి జీవితానికి ఆటంకాలు, అవరోధాలు, అంతరాయాలు వస్తేనే అతడి/ఆమె పరిపూర్ణ మూర్తిమత్వం బయటపడుతుంది.
- మనిషి ప్రారంభ దశ నుంచి నేటి వరకు ఏ ఒడిదొడుకులు ఎదుర్కోకుండానే నేడు అంతరిక్షానికి వెళ్లగలుగుతున్నాడా? ఎన్ని పరిశోధనలు, ఎన్ని మార్పులు, ఎంత మానవ వికాసం జరిగిందో మనం చూస్తూనే ఉన్నాం. ఈ పరిణామ క్రమంలో ఆటంకాలు, అంతరాయాలు, అవరోధాలు ఎవరికి రాలేదో ఆత్మవిమర్శ చేసుకుంటే అవగతమవుతుంది.
- ప్రపంచ చరిత్ర గతిని మార్చిన శాస్త్రవేత్తలు, చరిత్రకారులు, మేధావులు ఏ ఇతర గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను తిరగేసినా ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు. కష్టపడకపోతే చరిత్ర మనల్ని గుర్తించదనేది బహిర్గత సత్యం.
- ఏ వ్యక్తినీ రాత్రికి రాత్రి విజయం వరించదు. పాండవులకు 12 సంవత్సరాల అరణ్యవాసం, సంవత్సరం అజ్ఞాతవాసం చేసిన అనంతరం జరిగిన 18 రోజుల కురుక్షేత్ర యుద్ధంలో విజయలక్ష్మి వారిని వరించింది. అలాగే శ్రీరాముడు 14 సం.రాల అరణ్యవాసంలో సీతా పహరణం వంటి కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని తర్వాత పట్టాభిషేకం పొందాడు.
- అంతెందుకు శ్రీకృష్ణుడు కంసుడి చెరసాలలోనే దేవకి, వసుదేవుడు దంపతులకు జన్మిస్తాడు. పుట్టగానే తన మామ కంసుడి కంట పడకుండా రాత్రికి రాత్రే యమునా నది దాటి గోకులంలో నందుడి ఇంట్లో వదిలి వస్తాడు. వసుదేవుడు ఐనప్పటికీ శ్రీకృష్ణుడిని చంపడానికి ఎన్నో ప్రయత్నాలు చేసి చివరికి మేనల్లుడి చేతిలో కంసుడు మరణిస్తాడు.
- అలా ఎదిగిన శ్రీకృష్ణుడే కురుక్షేత్రంలో అర్జునుడికి రథ సారథ్యం వహించి పాండవుల విజయంలో కీలక పాత్ర పోషిస్తాడు. అలాగే యుద్ధ భూమిలో అర్జునుడికి గీతోపదేశం చేసి వైరాగ్యం తొలగించి తిరిగి కర్తవ్యోన్ముఖున్ని చేసిన తీరు అద్భుతం.
- ఎక్కడి బాలారిష్టాలు ఎక్కడి గీతోపదేశం ఒకసారి పరికించి చూడాలి. వెయ్యి మైళ్ల దూరమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందంటాడు మహా కవి శ్రీశ్రీ. అంటే విజయం అంత సులువుగా ఎవరికీ లభించదు.
- ఎంచుకున్న ఏ రంగమైనా కావొచ్చు అందులో విజయం సాధించాలంటే ప్రారంభంలో మీరు చూపించే ఉత్సాహం (సంసిద్ధత) క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల చివరి వరకు కొనసాగితే విజయం సొంతమవుతుంది. - రైతు పంట పండించడానికి ఎంత కష్టపడతాడో ఓసారి పరిశీలించి చూడాలి. అలాగే వ్యాపారి దినసరి ఎంతగా శ్రమిస్తాడో తెలుసుకుంటే వారే స్ఫూర్తి ప్రదాతలవుతారు.
- JEE/NEET/GATE/EAPCET/CPGET/ICET/CIVILS లేదా గ్రూప్స్ వంటి పరీక్షలు ఏవైనా కావొచ్చు. ప్రయత్నం లేకుండా విజయాన్ని ఆశించడం అర్థరహితమే అవుతుంది. మీకంటే ముందు విజయం సాధించిన వారిని కదిలిస్తే కచ్చితంగా ఓ ప్రణాళికను మీ ముందుంచుతారు. విజయం సాధించడానికి అవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. కాబట్టి చుట్టూ ఉన్న వారి నుంచి ప్రేరణ పొందాలి. ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తే తప్పకుండా విజయం లభిస్తుంది.
- చుట్టూరా ఆవరించుకొని ఉన్న చీకటిని తిట్టుకుంటూ ఊరికే కూర్చోవడం కంటే ప్రయత్నించి చిన్న దీపాన్నైనా వెలిగించడం మేలంటాడు చిలకమర్తి లక్ష్మీ నర్సింహం. చీకటిని తిట్టుకుంటూ ఎంతగా కూర్చున్నా ఆ చీకటిని పారదోలడానికి సూర్యుడు లేలేత కిరణాలతో ప్రతిరోజు ఉదయిస్తూనే ఉంటాడు.
- లేవండి.. మేల్కొనండి.. చుట్టూ ఉన్న చీకటి అనే సమస్యను వదిలి గమ్యం వైపు అడుగులు వేయాలి. ప్రయత్నం, పట్టుదల ఎలా ఉండాలంటే దూరంగా ఉన్న విజయం దగ్గరయ్యేలా.. గిట్టనివారు అసూయపడేలా, ఎందరికో స్ఫూర్తి కలిగించేలా ఉండాలి.

డాక్టర్. మహ్మద్ హసన్
అసిస్టెంట్ ప్రొఫెసర్
వ్యక్తిత్వ వికాస నిపుణులు
సెల్ నెం.99080 59234

విద్య, ఉద్యోగ సమాచారం

సీఐఎస్ఎఫ్‌లో 1124 పోస్టులు...

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 1124
- **పోస్టులు:** కానిస్టేబుల్/డ్రైవర్, కానిస్టేబుల్/డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్
- **అర్హతలు:** పదోతరగతి లేదా తత్సమాన కోర్సు తోపాటు డ్రైవింగ్ లైసెన్స్, అనుభవం, నిర్దిష్ట శారీరక ప్రమాణాలు తప్పనిసరి
- **వయస్సు:** 2025, మార్చి 4 నాటికి 21-27 ఏండ్ల మధ్య ఉండాలి
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 4
- **వెబ్‌సైట్:** https://cisfrectt.cisf.gov.in

బీహెచ్ఈఎల్ లో...

భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 400
- **పోస్టులు:** ఇంజినీర్ ట్రెయినీ, సూపర్‌వైజర్ ట్రెయినీ
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, కెమికల్, మెటలర్జీ, ఎలక్ట్రానిక్స్
- **అర్హతలు**, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 28
- **వెబ్‌సైట్:** https://www.bhel.com

రైట్స్ లిమిటెడ్‌లో...

ప్రభుత్వ రంగ సంస్థ రైట్స్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 49
- **పోస్టులు:** డీజీఎం, జాయింట్ జనరల్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, సెక్షన్ ఆఫీసర్ తదితరాలు
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** ఫిబ్రవరి 9, 16
- **వెబ్‌సైట్:** www.rites.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- **గ్రూప్స్ ప్రత్యేకం: కరెంట్ అఫైర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.**

భారత అంతర్గత జల మార్గాలకు 'జలవాహక్'

కరెంట్ అఫైర్స్

- భారత్ అంతర్గత జలమార్గాల గుండా సరకు రవాణాను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం 'జలవాహక్' పథకాన్ని ప్రారంభించింది.
- NW-1 (గంగా), NW-2 (బ్రహ్మపుత్ర), NW-6 (బరాక్ నది) వంటి జాతీయ జలమార్గాల్లో సుదూర ప్రాంతాలకు సరకులు రవాణా చేసేందుకు ఈ పథకం ప్రోత్సాహకాలను అందిస్తుంది.
- జాతీయ రహదారులు, రైల్వే వ్యవస్థలపై ఒత్తిడిని తగ్గించడం, మరింత స్థిరమైన రవాణా మార్గాలను అందించడంలో ఈ పథకం దోహదపడుతుంది.
- 300 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం, జల మార్గాల గుండా సరుకును రవాణా చేసే సరకు యజమానులకు ప్రోత్సాహకాలను అందించడానికి 'జలవాహక్'ను రూపొందించారు.
- ముఖ్యంగా భారత్-బంగ్లాదేశ్ ప్రొటోకాల్ మార్గంతో పాటు NW-1, 2, 6 వెంట సరకు రవాణా ఆపరేటింగ్ ఖర్చులపై 35శాతం వరకు తిరిగి చెల్లింపును అందిస్తారు.
- ఖర్చులను తగ్గించడం, రవాణా నెట్‌వర్క్‌ల ఒత్తిడిని తగ్గించడం, పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన జలమార్గాలను ఉపయోగించడాన్ని ప్రోత్సహించడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది.
- బల్క్ సరుకులను నిర్వహించే షిప్పింగ్ కంపెనీలు, ఫార్వర్డర్లు, వాణిజ్య సంస్థలతో పాటు రవాణా పరిశ్రమ విస్తృత శ్రేణి వాటాదారులకు ప్రయోజనం చేకూర్చుతుంది.
- ఇది ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉపయోగించిన అంతర్గత జలమార్గాల రంగానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తూ మూడు సంవత్సరాల పాటు అమల్లో ఉంటుంది.
- విశ్వసనీయమైన రవాణా వ్యవస్థ, షెడ్యూల్ చేసిన సరకు సేవలు, క్రమం తప్పకుండా జల మార్గ రవాణా అవకాశాలను ప్రదర్శించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఉదా: NW-1 లోని కోల్‌కతా-పాట్నా మార్గం ఏడు రోజులు పడుతుంది. పాట్నా-వారణాసి మార్గం ఐదు రోజులు పడుతుంది.

- 2030 నాటికి, 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 500 మిలియన్ టన్నుల సరకును జలమార్గాల గుండా రవాణా చేయడం ప్రభుత్వం లక్ష్యం.
- దేశ విస్తారమైన నదీ నెట్‌వర్క్ వినియోగ సామర్థ్యాన్ని పెంచుతూ దేశ నీలి ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- అంతర్గత జలమార్గాలను ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' పథకంతో జోడించడం ద్వారా దేశ రవాణా రంగంలో కీలక మార్పులకు దోహదపడుతుంది.
- అంతగా అభివృద్ధి చెందని తూర్పు రాష్ట్రాల్లో ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం, వాణిజ్యాన్ని మెరుగుపరచడం, ఈ నదుల వెంబడి ఉన్న పరిశ్రమలకు రవాణా ప్రత్యామ్నాయాన్ని అందించడంలో ఈ పథకం కీలక పాత్ర వహిస్తుంది.
- నదులు, కాలువలు, బ్యాక్‌వాటర్‌తో సహా 20,236 కి.మీ పొడవైన జలమార్గంతో దేశ సరకు రవాణాకు జలమార్గాల వినియోగాన్ని గణనీయంగా విస్తరించే సామర్థ్యాన్ని ఈ పథకం కలిగి ఉంది.
- నిరంతర పెట్టుబడులు, అభివృద్ధితో దేశ రవాణా అవస్థాపకతలో అంతర్గత జలమార్గాలు ముఖ్య పాత్రను పోషిస్తాయి. ఆర్థికాభివృద్ధి, పర్యావరణ స్థిరత్వానికి మద్దతు ఇస్తాయి.

డీ-డాలరైజేషన్ వర్సెస్ వాణిజ్య డీ-రిస్కింగ్

- దేశ డీ-డాలరైజేషన్‌కు బదులుగా, వాణిజ్యాన్ని డీ-రిస్క్ చేయడంపై ఎక్కువగా దృష్టి సారిస్తుందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు.
- వోస్ట్రో ఖాతాలను ప్రారంభించడం, స్థానిక కరెన్సీతో వాణిజ్యం వంటి చర్యలు యూఎస్ డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడం కంటే వాణిజ్య నష్టాలను వైవిధ్యపరిచేందుకు ఉపయోగపడతాయని నిపుణులు భావిస్తున్నారు.
- ప్రపంచ వాణిజ్యంలో డాలర్ వినియోగాన్ని తగ్గించేందుకు బ్రిక్స్ దేశాలు ప్రయత్నిస్తే 100 శాతం టారిఫ్‌లను విధిస్తామని అమెరికా అధ్యక్షుడ డోనాల్డ్ ట్రంప్ పేర్కొనడంతో ఈ స్పష్టత వచ్చింది.
- బ్రిక్స్ దేశాల మధ్య ఉమ్మడి కరెన్సీని ప్రవేశపెట్టడం కోసం జరిగిన చర్చలను హైలైట్ చేస్తూ యూరో జోన్ వలె సారూప్యత లేకుండా బ్రిక్స్ దేశాల మధ్య భౌగోళిక వైవిధ్యం ఉండటం కారణంగా ఉమ్మడి కరెన్సీని ప్రవేశపెట్టడానికి సవాళ్లు ఎదురవుతున్నాయని దాస్ పేర్కొన్నారు.
- పాశ్చాత్య ఆంక్షల కారణంగా చమురు దిగుమతుల కోసం రష్యా, చైనీస్ యువాన్ ను ఉపయోగించినందుకు భారత్ ప్రతిఘటించింది. యువాన్ పెరుగుతున్న ప్రభావాన్ని గురించి ఆందోళనలు వ్యక్తం చేస్తూనే యూఎస్ డాలర్ పై ఎక్కువగా ఆధారపడటం గురించి భారత్ జాగ్రత్తగా ఉంది.
- అభివృద్ధి చెందుతున్న దేశాలు, డాలర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుంచి దూరంగా ఉండేందుకు ఈ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లను పెంచాయి.
- జేపీ మోర్గాన్ ప్రకారం 2022లో 1136 టన్నులు, 2023లో 1037 టన్నుల బంగారాన్ని కేంద్ర బ్యాంకులు కొనుగోలు చేశాయి. కేవలం 2023, అక్టోబర్‌లో 60 టన్నుల బంగారం, అందులో ఆర్బీఐ 27 టన్నులు, టర్కీ 17 టన్నులు, పోలాండ్ 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి.
- యునైటెడ్ స్టేట్స్‌తో వాణిజ్య యుద్ధం, ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో చైనా, రష్యా ప్రధాన వాణిజ్య భాగస్వామిగా ఉండటం వల్ల గత రెండు సంవత్సరాల్లో చైనా రికార్డు స్థాయిలో బంగారం కొనుగోలు చేసింది.
- డాలర్ నిల్వలు తగ్గడం, చమురు ధరలు పెరగడంతో భారత పొరుగు దేశాల్లో రాజకీయ, సామాజిక అశాంతి ఏర్పడింది.
- శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్థాన్ వంటి దేశాల్లో ఉక్రెయిన్ యుద్ధం తర్వాత డాలర్ నిల్వలు తీవ్రంగా తగ్గి వాణిజ్య సంబంధాలకు అంతరాలు కలిగించాయి.
- రష్యా, యూఏఈ వంటి దేశాలతో భారత్ స్థానిక కరెన్సీల్లో వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ ప్రపంచ వాణిజ్యంలో వాటా తక్కువగా ఉన్న కారణంగా ఈ విధానం గణనీయమైన పురోగతిని సాధించలేదు.
- చమురు ఎగుమతిదారులు రూపాయి చెల్లింపులను అంగీకరించడం ప్రారంభించినప్పుడే రూపాయి అంతర్జాతీయికరణ ప్రయత్నాలు సఫలమవుతాయి.
- అధిక లావాదేవీల ఖర్చుల కారణంగా ఈ ఒప్పందాలు ఆలస్యం అవుతున్నాయి.
- చైనా కరెన్సీతో రష్యాతో సమర్థంగా వ్యాపారం చేయడం, సమతుల్య వాణిజ్యం వంటివి యువాన్ ప్రపంచ ఉనికిని పెంచుతుండగా యునైటెడ్ స్టేట్స్ మినహా మిగిలిన దేశాలతో భారత్ వాణిజ్య లోటు రూపాయి సామర్థ్యాన్ని పరిమితం చేస్తున్నాయి.

అమిగోస్ ఐఏఎస్ అకాడమీ సౌజన్యంతో..

మెనింజైటిస్ దేనికి సంబంధించిన వ్యాధి?

పోటీ పరీక్షల ప్రత్యేకం

జంతుశాస్త్రం

విసర్జక వ్యవస్థ

1. రొయ్య విసర్జక అవయవాలు?
ఎ) మాల్ఫీజియన్ నాళికలు
బి) కాక్సల్ గ్రంథులు
సి) హరిత గ్రంథులు
డి) మూత్రపిండాలు

2. కీటకాలు ఏ సమూహానికి చెందుతాయి?
ఎ) అమోనోటెలిక్ జంతువులు
బి) యూరియోటెలిక్ జంతువులు
సి) అనెలిడా వర్గ జంతువులు
డి) యూరికోటెలిక్ జంతువులు

3. మూత్రపిండాల విధి?
ఎ) దేహం నుంచి విష పదార్థాలను తొలగించడం
బి) రక్తానికి కొత్త పదార్థాలను మిశ్రితం చేయడం
సి) రక్త ప్రసరణ సులభతరం చేయడం
డి) శ్వాసక్రియలో తోడ్పడటం

4. డయాలసిస్ అనేది కింది ఏ జబ్బుల చికిత్సలో వినియోగిస్తారు?
ఎ) ఊపిరితిత్తులు బి) గుండె
సి) కాలేయం డి) మూత్రపిండాలు

5. మూత్రపిండాలు సక్రమంగా పనిచేయాలంటే?
ఎ) నత్రజని మలినాలు అధికంగా ఉండాలి
బి) రక్తంలో లవణాలు అధికంగా ఉండాలి
సి) రక్తపోటు సాధారణ స్థాయిలో ఉండాలి
డి) హృద్రోగాలు లేకుండా ఉండాలి

6. మానవదేహంలో ద్రవాలు, వాటిలోని అయానుల గాఢతలను అదుపులో ఉంచేది?
ఎ) ప్లీహం బి) మెదడు
సి) ఊపిరితిత్తులు
డి) మూత్రపిండం

7. దేహంలో యూరియా సంశ్లేషించే భాగం?
ఎ) మూత్రపిండం బి) గుండె
సి) కాలేయం డి) క్లోమం

8. మానవ దేహంలో ఆర్నిథైన్ వలయం జరిగే భాగం?
ఎ) కాలేయం బి) ప్లీహం
సి) మెదడు డి) మూత్రపిండం

9. మానవుడు మూత్రం ద్వారా విసర్జించే విటమిన్?
ఎ) ఎ బి) బి సి) డి డి) ఇ

10. మూత్రపిండాలే కాక మానవునిలో విసర్జనకు తోడ్పడే నిర్మాణాలు?
ఎ) స్రావ గ్రంథులు
బి) స్వేద గ్రంథులు
సి) అవటు గ్రంథి
డి) అధివృక్క గ్రంథులు

11. పక్షులు విసర్జించే ముఖ్యపదార్థం?
ఎ) అమ్మోనియా బి) యూరియా
సి) యూరిక్ ఆమ్లం
డి) క్రియేటిన్

12. బద్దెపురుగు విసర్జకావయవాలు?
ఎ) వృక్కాలు
బి) హరిత గ్రంథులు
సి) జ్వాలా కణాలు
డి) మూత్రపిండాలు

13. కప్ప ఏ కోవకు చెందుతుంది?
ఎ) అమోనోటెలిక్ బి) యూరియోటెలిక్
సి) యూరికోటెలిక్ డి) స్థిరోష్ణ జీవి

14. కింది రక్తనాళాల్లో దేనిలో మలిన రహిత రక్తం ఉంటుంది?
ఎ) వృక్క ధమని బి) పుపుస ధమని
సి) హార్దిక సిర డి) వృక్కసిర

15. మూత్రపిండంలోని ఏ భాగంలో గుచ్ఛగాలనం జరుగుతుంది?
ఎ) వృక్క నాళిక బి) హెన్లీ శిక్యం
సి) వృక్క ద్రోణి
డి) మాల్ఫీజియన్ దేహం

16. జతపరచండి.
ఎ. కీటకాలు 1. పక్షులు
బి. మంచినీటి చేపలు 2. మాల్ఫీజియన్ నాళికలు
సి. వానపాము 3. అమోనోటెలిక్
డి. యూరికోటెలిక్ 4. వృక్కాలు
5. హరితగ్రంథులు
ఎ) ఎ-2, బి-3, సి-5, డి-1
బి) ఎ-2, బి-3, సి-1, డి-4
సి) ఎ-1, బి-4, సి-3, డి-2
డి) ఎ-2, బి-3, సి-4, డి-1

17. కింది వాటిని పరిశీలించి సరికానివి గుర్తించండి.
ఎ. మానవుడిలో మూత్రపిండాలు యూరియాను సంశ్లేషించి విసర్జిస్తాయి
బి. కీటకాలు వృక్కాల ద్వారా విసర్జిస్తాయి
సి. వానపాము, జలగలో మాల్ఫీజియన్ నాళికలు ముఖ్య విసర్జకావయవాలు
డి. బల్లపరుపు పురుగులు జ్వాలా కణాలతో విసర్జిస్తాయి
ఎ) ఎ, బి, సి బి) బి, సి, డి
సి) డి, సి, ఎ డి) ఎ, డి

18. పీయూషగ్రంథి నుంచి వాసోప్రెసిన్ హార్మోన్ స్రావం తగ్గితే కలిగే వ్యాధి?
ఎ) మధుమేహం
బి) డయాబెటిస్ మెల్లిటస్
సి) డయాబెటిస్ ఇన్‌సిపిడస్
డి) రక్తపోటు

19. మంచినీటి చేపలు విసర్జించేది?
ఎ) అమ్మోనియా బి) యూరియా
సి) యూరిక్ ఆమ్లం డి) క్రియాటినిన్

20. జలగ విసర్జకావయవాలు?
ఎ) వృక్కాలు
బి) మాల్ఫీజియన్ నాళికలు
సి) మొప్పలు
డి) మూత్రపిండాలు

జవాబులు

1. సి	2. డి	3. ఎ	4. డి
5. సి	6. డి	7. సి	8. ఎ
9. బి	10. బి	11. సి	12. సి
13. బి	14. డి	15. డి	16. డి
17. ఎ	18. సి	19. ఎ	20. ఎ

నాడీ వ్యవస్థ

1. జ్ఞాపక శక్తి, నియంత్రిత కదలికలను నియంత్రించే మానవ మెదడు భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) మజ్జాముఖం డి) ప్రాన్స్‌వెరోలీ

2. శ్వాసక్రియ, హృదయస్పందన మొదలైన అనియంత్రిత క్రియలను నియంత్రించే మెదడు భాగం?
ఎ) మస్తిష్కం బి) మజ్జాముఖం
సి) అనుమస్తిష్కం డి) ఘ్రాణలంబికలు

3. కండరాల సంకోచాలను సమన్వయపరచి సమతాస్థితిని సాధించే మెదడు భాగం?
ఎ) అనుమస్తిష్కం
బి) మస్తిష్కం
సి) మజ్జాముఖం
డి) క్రూరాసెరిబ్రై

4. మెదడు ఏ రూపంలో సంకేతాలు స్వీకరించి తిరిగి పంపుతూ ఉంటుంది?
ఎ) విద్యుత్ బి) యాంత్రిక
సి) రసాయనిక డి) అయస్కాంత

5. నాడీవ్యవస్థకు అవసరమైన మూలకం?
ఎ) భాస్వరం బి) ఇనుము
సి) సోడియం డి) మెగ్నీషియం

6. మానవ మెదడు పరిమాణం సుమారు?
ఎ) 2000 గ్రా. బి) 1350 గ్రా.
సి) 1800 గ్రా. డి) 2500 గ్రా.

7. మానవ దేహంలో అతిపొడవైన కణం?
ఎ) అండం బి) శుక్రకణం
సి) నాడీకణం డి) తెల్ల రక్తకణం

8. నాడీప్రచోదనాలను ప్రసారం చేయడంలో పాత్ర వహించే ముఖ్యమైన అయానులు?
ఎ) Ca, PO_4 బి) N, PO_4
సి) Ca, Na డి) Na, K

9. సహానుభూతి నాడీ తంతువుల అంత్యభాగాలు స్రవించేది?
ఎ) సింపతిన్ బి) కోలిన్ ఎస్టరేజ్
సి) కార్టిసోన్ డి) ఎడ్రినలిన్

10. మానవ దేహంలో ఉష్ణోగ్రతను నియంత్రించే భాగం?
ఎ) పీనియల్ దేహం
బి) హైపోథాలమస్
సి) అవటు గ్రంథి
డి) పీయూష గ్రంథి

11. మెదడులోని మెమరీ హౌస్?
ఎ) మజ్జాముఖం బి) మస్తిష్కం
సి) అనుమస్తిష్కం డి) పాన్స్‌వెరోలీ

12. రాన్వియర్ కణుపులు, నిస్సిల్ రేణువులు ఏ కణాల ప్రత్యేకత?
ఎ) కాలేయ కణాలు
బి) కండర కణాలు
సి) మూత్రపిండ కణాలు
డి) నాడీ కణాలు

13. మెనింజైటిస్ దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) ఊపిరితిత్తులు డి) మెదడు

14. జతపరచండి.
ఎ. ఘ్రాణ లంబికలు 1. సమతాస్థితి
బి. ద్వారగోర్థం 2. హృదయ స్పందన
సి. అనుమస్తిష్కం 3. దృష్టి
డి. మజ్జాముఖం
4. ద్రవాభిసరణ క్రమత
5. వాసన
ఎ) ఎ-5, బి-4, సి-1, బి-2
బి) ఎ-5, బి-1, సి-4, బి-2
సి) ఎ-5, బి-4, సి-2, బి-1
డి) ఎ-1, బి-2, సి-3, బి-4

15. అసంకల్పిత ప్రతీకార చర్యలను నియంత్రించేది?
ఎ) దృష్టి లంబికలు
బి) ఘ్రాణ లంబికలు
సి) అనుమస్తిష్కం డి) వెన్నుపాము

16. మానవుడిలోని కపాలనాడుల సంఖ్య?
ఎ) 10 జతలు బి) 8 జతలు
సి) 16 జతలు డి) 12 జతలు

17. మానవుడిలోని కశేరునాడుల సంఖ్య?
ఎ) 12 జతలు బి) 31 జతలు
సి) 35 జతలు డి) 10 జతలు

18. మానవుడి కశేరునాడుల స్వభావం?
ఎ) జ్ఞాన బి) చాలక
సి) మిశ్రమ డి) ఏదీకాదు

19. మానవ కపాలనాడుల్లో జ్ఞాననాడులు?
ఎ) I, II, VIII బి) V, VII, IX
సి) III, IV, VI డి) I, III, V

20. అంత్యతంతువు అంటే?
ఎ) మెదడు చివరిభాగం
బి) మెదడు కాండం
సి) వెన్నుపాము చివరి భాగం
డి) వెన్నుపూస చివరి భాగం

21. కశేరునాడులు, కపాలనాడులను కలిపి ఏ వ్యవస్థగా పేర్కొంటారు?
ఎ) కేంద్ర నాడీ వ్యవస్థ
బి) పరిధీయ నాడీ వ్యవస్థ
సి) సహానుభూత నాడీ వ్యవస్థ
డి) సహానుభూతి

జవాబులు

1. బి	2. బి	3. ఎ	4. సి
5. సి	6. బి	7. సి	8. డి
9. ఎ	10. బి	11. బి	12. డి
13. డి	14. ఎ	15. డి	16. డి
17. బి	18. సి	19. ఎ	20. సి
21. బి			

జ్ఞానాంగాలు

1. కన్నీటిలో ఉండే ఎంజైమ్?
ఎ) టైలిన్ బి) సీబం
సి) లైసోజైమ్ డి) పెప్సిన్

2. తక్కువ కాంతిలో చూడటానికి తోడ్పడేవి?
ఎ) రెటీనా బి) కోరాయిడ్
సి) దండాలు డి) శంకువులు

3. వర్ణదృశ్యాలను చూడటానికి తోడ్పడేవి?
ఎ) దండాలు బి) రెటీనా
సి) శంకువులు డి) కంటిపాప

4. మధ్య చెవిలోని ఎముకలు?
ఎ) మాలియస్ బి) ఇంకస్
సి) స్టేపిస్ డి) పైవన్నీ

5. దేహాన్ని సమతాస్థితిలో ఉంచేది?
ఎ) కన్ను బి) చెవి
సి) ముక్కు డి) నాలుక

6. దేహ ఉష్ణోగ్రతను నియంత్రించేది?
ఎ) గుండె
బి) చర్మస్రావ గ్రంథులు
సి) హార్డీరియన్ గ్రంథులు
డి) స్వేద గ్రంథులు

7. మయోపిక్ వ్యక్తి చూడలేనివి?
ఎ) దూరపువస్తువులు
బి) సమీపవస్తువులు సి) రంగులు
డి) ప్రకాశవంతమైన కాంతి

8. అయోడాప్సిన్ ఏ నిర్మాణాల్లో ఉంటుంది?
ఎ) దండాలు బి) శంకువులు
సి) స్క్లీరా డి) కంటి కటకం

9. మానవుడి కంటిలోనిది..?
ఎ) పుటాకార కటకం
బి) కుంభాకార కటకం
సి) ద్విపుటాకార కటకం
డి) బల్లపరుపు కటకం

10. శుక్లం వచ్చినప్పుడు కంటిలో దెబ్బతినేది?
ఎ) కటకం బి) తారక
సి) రెటీనా డి) ఐరిస్

11. చెవిలో ఉండే ఎముకల సంఖ్య?
ఎ) 2 బి) 1 సి) 4 డి) 3

12. జతపరచండి.
ఎ. దండాలు 1. రంగులను గుర్తించడం
బి. శంకువులు 2. చర్మం
సి. కర్ణభేరి 3. మసక వెలుతురు
డి. మెలనిన్ 4. వినికిడి
ఎ) ఎ-3, బి-1, సి-2, డి-4
బి) ఎ-4, బి-3, సి-2, డి-1
సి) ఎ-1, బి-2, సి-3, డి-4
డి) ఎ-3, బి-1, సి-4, డి-2

13. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. లోపలిచెవి దేహాన్ని సమతాస్థితిలో ఉంచుతుంది
బి. స్వేదగ్రంథులు దేహ ఉష్ణోగ్రతా నియంత్రణలో తోడ్పడతాయి
సి. నాలుకపై రుచి గుళికలు ఉంటాయి
డి. చర్మస్రావ గ్రంథులు విసర్జనలో తోడ్పడతాయి
ఎ) ఎ, బి, సి బి) బి, సి, డి
సి) సి, డి, ఎ డి) ఎ, బి, డి

14. కళ్లు ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన విటమిన్?
ఎ) విటమిన్-ఎ బి) విటమిన్-బి
సి) విటమిన్-సి డి) విటమిన్-డి

జవాబులు

1. సి	2. సి	3. సి	4. డి
5. బి	6. డి	7. ఎ	8. బి
9. బి	10. ఎ	11. డి	12. డి
13. ఎ	14. ఎ		

తెలుగు అకాడమీ సౌజన్యంతో..